News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :268 | ఖమ్మం | మంగళవారం నవంబర్ 12, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## భారత 51వ చీఫ్ జస్టిస్ గా సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం



- జస్టిస్ ఖన్నాతో ప్రమాణస్వీకారం చేయించిన ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము
- రాష్ట్రపతి భవన్ లో కార్యక్రమం.. ప్రధాని, మాజీ సీజేఐ సహా ప్రముఖుల హాజరు
- 2025 మే 13 వరకు సీజేఐగా బాధ్యతలు నిర్వహించనున్న జస్టిస్ ఖన్నా

వివరాలు 2లో..



# కేసీఆర్.. ఫాంహౌస్‌లో రెస్ట్ తీసుకో

### తెలంగాణ సమాజం నిన్ను మర్చిపోయింది

- ఇప్పటికైనా మంచి పనులకు మద్దతు ఇవ్వండి
- బడి దొంగలను చూసాం కానీ.. ప్రతిపక్ష నాయకుడే అసెంబ్లీకి వస్తలేడు
- మీ పదేండ్ల పాలనలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలే
- కేసీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు
- త్వరలోనే గ్రూప్–1 అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇస్తం
- ఎలక్ట్రిక్ వాహనాల కోసం పాలసీ తీసుకు రాబోతున్నం
- ఏఎంవీఐలకు నియామకపత్రాలు అందించిన సీఎం

వివరాలు 2లో..

హైదరాబాద్: 'ఫాంహౌసుల్లో డ్రగ్స్ తీసుకునే వారు మనకు ఆదర్శమా' అని సీఎం రేవంత్ బీఆర్ఎస్‌కు పరోక్షంగా చురకలంటించారు. రవాణా శాఖలో ఏఎంవీఐలుగా ఉద్యోగం పొందినవారికి సోమవారం నాడు సీఎం రేవంత్, మంత్రి పొన్నం ప్రభాకర్ నియామక పత్రాలు అందజేశారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.

## ఔషధ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణ రణరంగం

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ కారుపై రాళ్లతో దాడి చేసిన రైతులు

- పార్మా విలేజ్ కోసం భూములిచ్చే రైతులతో చర్చించేందుకు లగచర్లకు వచ్చిన కలెక్టర్
- కలెక్టర్‌తో చర్చకు గ్రామం వెలుపల సభను ఏర్పాటు చేసిన అధికారులు
- ఆ తర్వాత చర్చలకు గ్రామంలోకి వెళ్లిన కలెక్టర్
- ఈ సమయంలో కలెక్టర్ వెనక్కి వెళ్లాలంటూ కారుపై రాళ్లతో దాడి



వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కారుపై లగచర్ల గ్రామస్థులు రాళ్లు విసిరారు. ఫార్మా విలేజ్ కోసం భూములు ఇచ్చే రైతులతో చర్చించేందుకు స్థానిక తహసీల్దారుతో కలిసి కలెక్టర్ ఆ గ్రామానికి వచ్చారు. ఈ సమయంలో రైతులు వారి కారుపై రాళ్లతో దాడి చేశారు. ఫార్మా విలేజ్ భూసేకరణలో భాగంగా రైతులతో చర్చించేందుకు వారు వచ్చారు.లగచర్ల గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో అధికారులు గ్రామసభను పెట్టారు. గ్రామసభ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. ఊరి బయట చర్చలకు ఏర్పాట్లు చేయడంపై రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కలెక్టర్‌తో చర్చకు గ్రామం వెలుపల ఏర్పాటు చేసిన గ్రామసభకు రైతులు గైర్హాజరయ్యారు.గ్రామసభ వద్ద ఇద్దరు రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో కలెక్టర్ గ్రామానికి వెళ్లారు. కలెక్టర్ గ్రామానికి రాగానే రైతులు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కలెక్టర్ ప్రతీక్ జైన్ వెనక్కి వెళ్లాలని కారుపై రాళ్లు విసిరారు. దీంతో కారు అద్దాలు పగిలాయి.

## ఏడేడు లోకాల అవతల ఉన్నా.. ఏ దొరనూ వదిలేదు

### మంత్రి పొంగులేటి వార్నింగ్



ఏడేడు లోకాల అవతల ఉన్నా.. తప్పు చేస్తే ఏ దొరనూ వదిలి పెట్టే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ

వివరాలు 2లో..

## ఇప్పుడే ఢిల్లీలో ల్యాండ్ అయ్యా.. అప్పుడే వణికిపోతే ఎలా..?

- ఇప్పుడే ఢిల్లీలో ల్యాండ్ అయ్యాను... అప్పుడే హైదరాబాద్‌లో ప్రకంపనలు వచ్చాయి: కేటీఆర్
- ఎక్స్ వేదికగా కేటీఆర్ చురక
- అమృత్ టెండర్లపై కేంద్రమంత్రికి ఫిర్యాదు చేసేందుకు ఢిల్లీకి కేటీఆర్
- మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలవనున్న కేటీఆర్



"నేను ఇప్పుడే దేశ రాజధాని ఢిల్లీలో ల్యాండ్ అయ్యాను... కానీ అప్పుడే హైదరాబాద్‌లో ప్రకంపనలు వచ్చినట్లు విన్నాను... అప్పుడే వణికితే ఎలా?" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అమృత్ టెండర్ల విషయంలో సీఎం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆయన

వివరాలు 2లో..

## గత ప్రభుత్వంలో పని తక్కువ... పబ్లిసిటీ ఎక్కువ

- గత ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలు తీసుకుందన్న నారా లోకేశ్
- ఫీజు రీయింబర్స్ మెంట్ చేయలేదని ఆరోపణ
- రూ.6,500 కోట్లు బకాయిలు పెట్టారని వెల్లడి
- ఏపీని విద్యారంగంలో ఐదేళ్లలో నెంబర్ వన్ చేస్తామని స్పష్టీకరణ


వివరాలు 2లో..



గత ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలు తీసుకుందని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో పని తక్కువ... పబ్లిసిటీ ఎక్కువ అని విమర్శించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ తో పాటు రూ.6,500 కోట్ల బకాయిలు పెండింగ్ లో పెట్టారని ఆరోపించారు.

## నేడు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం

- వాయిదా పడిన ఏపీ అసెంబ్లీ, మండలి
- నేడు మధ్యాహ్నం టీడీపీ-జనసేన-బీజేపీ శాసనసభాపక్ష భేటీ
- వచ్చే శనివారం కూడా సభ నిర్వహిస్తామన్న అయ్యన్నపాత్రుడు



ఏపీ అసెంబ్లీ, శాసన మండలి ఎల్లుండికి వాయిదా పడ్డాయి. (నవంబరు 12) ఉదయం ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. కాగా, అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పందించారు.

వివరాలు 2లో..

## కార్ రేసింగ్ కేసు విచారణ కోసం గవర్నర్ అనుమతి కోరాం

- ఆ కేసులో ఎవరిని జైల్లో పెడతామో చెప్పలేదు... కేటీఆర్ మాత్రం మోకరిల్లేందుకు ఢిల్లీకి వెళుతున్నారు: పొన్నం ప్రభాకర్
- తనపై వస్తున్న కేసుల నుంచి తప్పించుకోవడానికే కేటీఆర్ ఢిల్లీ టూర్ అని విమర్శ
- కేంద్రం సాయం కోసం వెళదామంటే ఎవరూ రావడం లేదని ఆరోపణ
- కార్ రేస్ కేసులో విచారణకు గవర్నర్ అనుమతి కోరినట్లు వెల్లడి
- ఆత్మరక్షణ కోసం కేటీఆర్ ఢిల్లీకి వెళుతున్నాడన్న మంత్రి



కార్ రేసింగ్ కేసులో తాము ఎవరినీ జైల్లో పెడతామని చెప్పలేదని, కానీ కేటీఆర్ మాత్రం కేంద్రం వద్ద మోకరిల్లేందుకు ఢిల్లీకి పరుగెత్తుతున్నాడని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తనపై వస్తున్న ఆరోపణలు నుంచి, కేసుల నుంచి

వివరాలు 2లో..




## అసెంబ్లీకి వెళ్లే దమ్ము, ధైర్యం లేకపోతే రాజీనామా చేయండి

- నిన్న నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- గైర్హాజరైన జగన్
- ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వెళతాననడం అర్థరహితమన్న షర్మిల
- పిచ్చితనాన్ని పక్కనబెట్టి అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని హితవు

నిన్న నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో, వైసీపీ అధినేత జగన్ సభకు గైర్హాజరయ్యారు. దీనిపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. జగన్ తీరు చూస్తుంటే అత్త మీద కోపం దుత్త మీద చూపించినట్టుందని

వివరాలు 2లో..

## తెలంగాణలో 13 మంది ఐఏఎస్ ల బదిలీ

- టూరిజం, కల్చరల్ కార్యదర్శిగా స్మితా సబర్వాల్
- జీహెచ్ఎంసీ కమిషనర్ గా ఇలంబర్తి
- ట్రాన్స్ కో సీఎండీగా కృష్ణ భాస్కర్

వివరాలు 2లో..




## బీజేపీకి బీటీమ్ బీఆర్ఎస్..మహారాష్ట్రలో కాషాయం కోసం పనిచేస్తుంది

- మహారాష్ట్రలో కాషాయపార్టీకి లబ్ధి చేకూర్చేలా కుట్ర
- తప్పుడు పబ్లిసిటీ చేస్తూ ప్రజాప్రభుత్వంపై విషం చిమ్ముతోంది
- కేసుల నుంచి తప్పించుకునేందుకే :మంత్రి సీతక్క

వివరాలు 2లో..



# కేసీఆర్.. ఫాంహౌస్లో రెస్ట్ తీసుకో

- మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం బాట పట్టారని గుర్తుచేశారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను పట్టించుకోలేదని సీఎం ఆరోపించారు. కేవలం కేసీఆర్ కుటుంబానికే ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులను కేసీఆర్ నమ్మించి గొంతుకోశారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాకముందే ఉద్యోగ భర్తీలు చేస్తామని చెప్పామని, ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తున్నామని సీఎం రేవంత్ వివరించారు. గ్రూప్ 1 సహా అన్ని శాఖల్లో ఉద్యోగాల భర్తీ చేస్తున్నామని ఉద్యోగ నియామకాలను సీఎం గుర్తుచేశారు. గత సర్కార్ పెద్దలు నిరుద్యోగుల గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 50 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని సీఎం తెలిపారు. ఉద్యోగ నియామకాల ప్రక్రియ త్వరగా చేపట్టేలా పర్యవేక్షించానని చెప్పారు. నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించడం తనకు సంతృప్తిని ఇస్తుందని సీఎం చెప్పారు. నిరుద్యోగుల ఉద్యమాలకు కాంగ్రెస్ అండగా నిలబడిందని గుర్తుచేశారు. డ్రగ్స్ పై కఠినంగా వ్యవహరిస్తామని, సరిహద్దుల్లో కఠినంగా వ్యవహరించాల్సింది వెహికల్ ఇన్ స్పెక్టర్లేనని సీఎం రేవంత్ చెప్పారు. డ్రగ్స్ సప్లై చేయాలంటే వెన్నులో వణుకు పుట్టాలని సీఎం హెచ్చరించారు. విద్యనే తెలంగాణ సమాజాన్ని మార్చేస్తుందని, 10 ఏండ్లలో ఒక్క రెసిడెన్సియల్ స్కూల్ కట్టలేదని బీఆర్ఎస్ పాలనపై సీఎం నిప్పులు చెరిగారు. కొందరు దివాలీని చిచ్చుబుడ్లకు బదులు సారా బుడ్లతో చేసుకున్నారని సీఎం వ్యాఖ్యానించారు. మూసీ ప్రక్షాళన ఆగదని, కాలుష్యం నుంచి ప్రజలను రక్షించుకోవాని చెప్పారు. చట్టం అందరికీ సమానంగా ఉండాలని ఏఎంవీఐలుగా ఉద్యోగం పొందినవారికి సీఎం సూచించారు.

# ఏడేడు లోకాల అవతల ఉన్నా.. ఏ దొరనూ వదిలేదు

- మొదటి పేజీ తరువాయి

తప్పులను ఒక్కొటి బయట పెడితే ఆ పార్టీ నాయకులు వెళ్లి అంతరిక్షంలో దాక్కుంటారేమో అనిపిస్తుందని ఆయన సెటైర్ వేశారు. ఖమ్మం రూరల్ మండలంలోని వెంకటగిరిలో మంత్రి పొంగులేటి సోమవారం (నవంబర్ 11) పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ దొర పోకడలు గత పదేళ్లు చూశానని.. ఆయన చుట్టూ పెయిడ్ ఆర్టిస్టులను కూర్చోపెట్టుకొని మాట్లాడేవారని విమర్శించారు. కార్యకర్తలు జారిపోకుండా ఉండేందుకే వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమని కేసీఆర్ అబద్దాలు చెబుతున్నాడని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేదోడిని కూలగొట్టదని.. కేసీఆర్ తొత్తులు అక్రమంగా కట్టడాలు కడితే వాటిని పేదలకు ఇవ్వడం కోసం కూల్చుతున్నామని స్పష్టం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఈడీ, ఐటీ, సీబీఐలపై విమర్శలు చేసే కేటీఆర్ ఇప్పుడు ఎక్కడ ఉన్నావని.. కేంద్ర పట్టణ శాఖ మంత్రితో నీకు పని ఏందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయంలో నిర్వహించిన ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో ప్రభుత్వం అవకతవకలు గుర్తించి కేసు ఏసీబీకి అప్పగించిందని తెలిపారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్ ప్రజాప్రతినిధి కావడంతో అతడిని ప్రశ్నించాలంటే గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని.. ఇందులో భాగంగానే ఏసీబీ విచారణకు అనుమతి ఇవ్వాలని కోరుతూ గవర్నర్‌కు లేఖ రాసి 13 రోజులు అయ్యిందని వెల్లడించారు. కేటీఆర్ కేంద్రంలో ఉన్న అర్బన్ మినిస్టర్ తో పాటు అదానీ, అంబానీ, ఆర్ఎస్ఎస్, బీజేపీ పెద్దలను కలిసి తనపై నమోదైన కేసులు మాఫీ చేసుకోవడం కోసమే ఢిల్లీ వెళ్లాడని ఆరోపించారు. బీజేపీ పెద్దలతో రాజీ కుదుర్చుకోవడానికే కేటీఆర్ ఢిల్లీ వెళ్లాడని.. ఈ మేరకు తమకు సమాచారం ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే రెండు రోజుల్లో ఏ బాంబు పేలబోతుందో తెలిసి కేటీఆర్ హడావుడిగా ఢిల్లీకి వెళ్లాడన్నారు.

ఈ కార్ రేసింగ్ పేరుతో విదేశాలకు రూ.55 కోట్లు ఎందుకు పంపాడో కేటీఆర్ బయటకు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఏ తప్పు చేయనప్పుడు పొలిటికల్ బాంబులు పేలుతాయంటే ఎందుకు ఉలిక్కి పడుతున్నారని ప్రశ్నించారు. ఎంవోయూ సంతకం పెట్టక ముందే విదేశీ కంపెనీకి డబ్బులు పంపాడు.. కేబినెట్ అప్రూవల్ తీసుకోక ముందే కేటీఆర్ సంతకం చేశాడని తెలిపారు. ప్రభుత్వం పెద్ద మొత్తంలో విదేశానికి

డబ్బు పంపాలంటే ఆర్బీఐ అనుమతి తీసుకోవాలి.. మరీ కేటీఆర్ ఎవరి పర్మిషన్ తీసుకొని డబ్బు విదేశాలకు పంపారని ప్రశ్నించారు. రేపో మాపో అరెస్ట్ అవుతాడని తెలిసే.. అదానీ, అంబానీ, ఆర్ఎస్ఎస్

పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు కేటీఆర్ ఢిల్లీ వెళ్లాడని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన వడ్డీల భారం ఎక్కువ అయిందని.. అయినప్పటికీ హామీలు నేరవేరుస్తున్నామన్నారు. రూ.13 వేల కోట్ల రుణ మాఫీ డిసెంబర్ వరకు చేయబోతున్నామని స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లలో రాష్ట్ర ప్రజలకు ఇండ్ల కల నెరవేరలేదని.. మా ప్రభుత్వంలో రాబోయే 4 సంవత్సరాల్లో 20 లక్షల ఇండ్లు కట్టబోతున్నామని తెలిపారు.

# అసెంబ్లీకి వెళ్లే దమ్ము, ధైర్యం లేకపోతే రాజీనామా చేయండి

- మొదటి పేజీ తరువాయి

ఘాటుగా విమర్శించారు. జనం మీకు ఓట్లేసి మిమ్మల్ని గెలిపించింది ఎందుకు? అసెంబ్లీ సమావేశాలు ఎగ్గొట్టడానికా? అంటూ మండిపడ్డారు.

"ప్రజలు మీకు ఓట్లేసింది... అసెంబ్లీ మీద అలగడానికో, మైకు ఇస్తేనే సభకు పోతానని మారాం చేయడానికో కాదు! మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించింది... ఇంట్లో కూర్చుని సొంత మైకుల్లో మాట్లాడేందుకు కాదు! మీ స్వయంకృతాపరాధమే మిమ్మల్ని ప్రతిపక్షానికి దూరం చేసింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతాననడం మీ అవివేకానికి, మీ అజ్ఞానానికి నిదర్శనం" అంటూ జగన్ ను దుయ్యబట్టారు.

అసెంబ్లీ అనేది ప్రజాస్వామ్య దేవాలయం అని, ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల అధికార పక్షాన్ని నిలదీసేందుకు ప్రజలు ఇచ్చే గొప్ప అవకాశం అని షర్మిల వివరించారు.

"కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కు లేదు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలు అమలు కావడంలేదు. రాష్ట్రంలో మహిళలపై దాడులు ఆగడంలేదు. శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోంది. ఇసుక మాఫియా రాజ్యమేలుతోంది. బెల్టు షాపుల దందా అరికట్టడంలేదు. ఐదు నెలలు గడుస్తున్నా ఒక్క ఉద్యోగం భర్తీ కాలేదు. ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీసే అవకాశాన్ని ప్రజలు వైసీపీకి ఇస్తే ,ద

ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామనడం సిగ్గుచేటు. 1994లో కాంగ్రెస్ పార్టీకి కేవలం 26 సీట్లే వచ్చాయి. అయినప్పటికీ విపక్ష హోదా కావాలని మారాం చేయలేదు. ఆ 26 మంది సభ్యులతోనే అసెంబ్లీలో ప్రజాపక్షంగా కాంగ్రెస్ నిలిచింది. అనేక సమస్యలపై నాడు టీడీపీ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ చుక్కలు చూపించింది. ఇక కేంద్రంలో... 2014లో 44 సీట్లు... 2019లో 52 సీట్లే వచ్చినా కాంగ్రెస్ ప్రతిపక్ష హోదా అడగలేదు. హోదా లేకపోయినా రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ప్రజల పక్షాన పోరాడారు. మోదీ

నియంతృత్వాన్ని ప్రశ్నిస్తూ, దేశ ప్రజల గొంతుకలా కాంగ్రెస్ మారింది. ఇప్పటికైనా మీ పిచ్చితనాన్ని పక్కనబెట్టి అసెంబ్లీకి వెళ్లి, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, నిర్లక్ష్యాన్ని ఎండగట్టండి. ఒకవేళ అసెంబ్లీకి వెళ్లే దమ్ము, ధైర్యం మీకు లేకపోతే వైసీపీ శాసనసభాపక్షం మొత్త రాజీనామా చేయండి. అప్పుడు ఇంట్లోనే కాదు... ఎక్కడైనా కూర్చుని తీరిగ్గా మాట్లాడుకోండి" అంటూ షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు.

# ఇప్పుడే ఢిల్లీలో ల్యాండ్ అయ్యా.. అప్పుడే వణికిపోతే ఎలా..?

కేంద్రమంత్రిని కలిసి ఫిర్యాదు చేయనన్నారు. ఇప్పటికే ఆయన కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు లేఖ రాశారు. ఇప్పుడు నేరుగా ఫిర్యాదు చేసేందుకు ఈరోజు ఢిల్లీకి వెళ్లారు.

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ మీద దాడి విషయమై స్పందించిన కేటీఆర్**

సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో రైతులు ఏకంగా జిల్లా కలెక్టర్ మీదనే తిరగబడ్డారని, సీఎం మూర త్వం వల్ల అధికారులు దెబ్బలు తినాల్సి రావడం దురదృష్టకరమని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఇది రాష్ట్రంలో పరిపాలనా వైఫల్యం, శాంతిభద్రతల వైఫల్యానికి తాజా ఉదాహరణ అని పేర్కొన్నారు. నిజానికి రేవంత్ రెడ్డి దురాశ వల్ల, అవగాహనారాహిత్యం వల్లనే ఈ దుస్థితి దాపురించిందని విమర్శించారు. భూసేకరణ పూర్తయి... అన్ని అనుమతులు వచ్చి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఫార్మా సిటీని రద్దు చేసి, రాష్ట్రంలో పది చోట్ల ఫార్మా క్లస్టర్లు పెట్టాలనే తుగ్లక్ ఆలోచన వల్లనే ఇంత అలజడి చెలరేగిందన్నారు. ఫార్మా సిటీ కోసం సేకరించిన భూములు అమ్ముకొని సొమ్ము చేసుకుందామన్న రేవంత్ కుత్సిత బుద్ధి వల్ల ఇప్పుడు... ఇక్కడ ఫార్మా సిటీ భవితవ్యం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కొడంగల్‌లో అన్నదాతల భూములు గుంజుకునే కుట్ర మొదలైందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి, ఆగ్రహం, చాలాచోట్ల కట్టలు తెంచుకుంటోందని, అది ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని త్వరలోనే భూస్థాపితం చేయనుందన్నారు.

## కార్ రేసింగ్ కేసు విచారణ కోసం గవర్నర్ అనుమతి కోరాం

- మొదటి పేజీ తరువాయి

తప్పించుకోవడానికి ఆయన ఢిల్లీ టూర్ అన్నారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణకు కేంద్రం సహాయం కోసం ఢిల్లీకి కలిసి వెళదామంటే రావడం లేదని, కేసుల గురించి మాత్రం వెళుతున్నారని ఆరోపించారు. ఢిల్లీకి వెళ్లి అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదు చేస్తానని కేటీఆర్ చెబుతున్నారని... కానీ కార్ రేస్‌కు సంబంధించిన విచారణకు గవర్నర్ అనుమతిని తాము కోరడంతోనే ఆయన ఢిల్లీకి వెళుతున్నారన్నారు. తాము ప్రత్యేకంగా ఎవరినీ జైల్లో పెడతామని చెప్పలేదని తెలిపారు. కానీ తన ఆత్మరక్షణ కోసం కేంద్రం వద్ద మోకరిల్లేందుకు వెళు తున్నాడని వ్యాఖ్యానించారు. అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయని భావిస్తే ఫిర్యాదు చేసుకోవచ్చని... కానీ విచారణ నుంచి తప్పించుకోవడానికి ఢిల్లీకి వెళుతున్నట్లుగా తెలుస్తోందన్నారు. కేటీఆర్ విచారణకు సహకరించి... చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 14 నుంచి ఏడాది పాలన విజయోత్సవాలు జరుపుతామన్నారు. ప్రభుత్వ విజయాలను ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ప్రతి మంచి పనిని ప్రజలకు వివరిస్తామన్నారు. రవాణాశాఖకు మరింత గౌరవం పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో తెలంగాణ రవాణా శాఖ లోగోను విడుదల చేస్తామని వెల్లడించారు.

## గత ప్రభుత్వంలో పని తక్కువ... పబ్లిసిటీ ఎక్కువ

వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు తగ్గారని నారా లోకేశ్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేస్తామని చెప్పారు. కేజీ టు పీజీ విద్యా విధానంతో ఏపీ విద్యా రంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తామని అన్నారు. ఐదేళ్లలో ఏపీ విద్యా వ్యవస్థను నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని వివరించారు.

## విద్యార్థిని అనుమానాస్పద మృతి.. బాసర ట్రిపుల్ ఐటీ వద్ద ఉద్రిక్తత

నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఇవాళ ఉదయం ట్రిపుల్ ఐటీలో పీయూసీ సెకండ్ఇయర్ చదువుతున్న స్వాతి ప్రియ అనే విద్యార్థిని సూసైడ్ చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నిర్మల్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన ఏబీవీపీ కార్యకర్తలు ట్రిపుల్ ఐటీ లోకి చొచ్చుకుపోయేందుకు యత్నించారు. అక్కడే డ్యూటీ చేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది ఏబీవీపీ కార్యకర్తలను అడ్డుకున్నారు. దీంతో ఇరువురి మధ్య తోపులాట జరుగగా..ఏబీవీపీ కార్యకర్తపై సెక్యూరిటీ సిబ్బంది దాడి చేసింది. ఏబీవీపీ కార్యదర్శి సాయికుమార్ అనే యువకుడికి తీవ్ర గాయాలు కాగా భైంసా ఏరియా హాస్పిటల్ కు తరలించారు. ప్రభుత్వానికి, ట్రిపుల్ ఐటీ అధికారులకు వ్యతిరేకంగా ఏబీవీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ట్రిపుల్ ఐటీ మెయిన్ గేటు ముందు ఏబీవీపీ కార్యకర్తల ఆందోళన కొనసాగుతుంది.

## భారత 51వ చీఫ్ జస్టిస్ గా సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం

భారతదేశ 51 వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం రాష్ట్రపతి భవన్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ సంజీవ్ ఖన్నాతో ప్రమాణం చేయించారు. 2019 జనవరి నుంచి సుప్రీం కోర్టులో న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆర్టికల్ 370 సహా పలు కీలక కేసుల్లో తీర్పులిచ్చిన బెంచ్ లలో జస్టిస్ సంజీవ్ ఖన్నా ఉన్నారు. వచ్చే ఏడాది మే 13 వరకు ఆయన సీజేఐగా బాధ్యతలు నిర్వహిస్తారు. కాగా, రాష్ట్రపతి భవన్ లో జరిగిన సీజేఐ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, కేంద్ర న్యాయశాఖమంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు.

## బీజేపీకి బీటీమ్ బీఆర్ఎస్.. మహారాష్ట్రలో కాషాయం కోసం పనిచేస్తుంది

బీజేపీకి బీ టీంగా బీఆర్ఎస్ పనిచేస్తోందని మంత్రి సీతక్క ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నాటి నుంచి పక్కా ప్రణాళికతో విష ప్రచారం చేస్తుందని ఫైర్ అయ్యారు. కేసుల నుంచి తప్పించుకునేందుకు కాషాయపార్టీతో అంటకాగుతోందన్నారు. సెక్రటేరియట్‌లో మంత్రి సీతక్క మాట్లాడుతూ 'మహారాష్ట్రలో బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకు బీఆర్ఎస్ కుట్ర పూరితంగా వ్యవహరిస్తోంది. పదే పదే తప్పుడు ౖ పబ్లిసిటీ చేస్తూ ప్రజా ప్రభుత్వంపై విషం చిమ్ముతోంది. అందులో భాగంగా ఫ్రీ బస్ జర్నీ స్కీంపై దుష్ప్రచారం చేస్తోంది. కోట్లాదిమంది మహిళలకు అన్యాయం చేసేలా కుట్రలుల పన్నుతోంది. పంట రుణమాఫీని చేయని బీఆర్ఎస్ ఇప్పుడు రైతుల ప్రేమ కురిపించడం విడ్డూరంగా ఉంది. ప్రజా ప్రభుత్వం కేవలం 27 రోజుల్లోనే 18 వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేసింది. 6 మాసాల్లోనే మేం 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. వచ్చే నాలుగేండ్లల్లో 6 గ్యారెంటీలను పూర్తిగా అమలు చేస్తం' అని తెలిపారు.

**బీఆర్ఎస్ ను నిలదీయండి**

కులగణనను అడ్డుకుంటున్న బీఆర్ఎస్ ను బీసీ సంఘాలు నిలదీయాలని సీతక్క సూచించారు. జనాభా లెక్కలు తెలిస్తేనే సంక్షేమ వాటా సాధ్యమవుతుందని తెలిపారు. ఇంటింటి సమగ్ర సర్వేను బహిష్కరించడం అంటే మన హక్కులను, అభివృద్ధిని వదులుకోవడమే అవుతుందన్నారు. 'మేమెంతో.. మాకంత' అన్న నినాదం నిజం కావాంలే సమగ్ర సర్వేలో వివరాలు నమోదు కావాలన్నారు. క్లబ్బులు, పబ్బులు బంద్ అయ్యాక కొంతమంది అరాచకంగా తయారవుతున్నారని చెప్పారు. గత పదేండ్లలో జరిగిన నష్టాన్ని ప్రజలు బేరీజు వేసుకోవాలని కోరారు.

## నేడు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం

- మొదటి పేజీ తరువాయి

నవంబరు 22 వరకు అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాలు ఏదో లాంఛనంగా అన్నట్టుగా కాకుండా, సీరియస్ గా జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

బడ్జెట్ పై రేపు ఎమ్మెల్యేలందరికీ శిక్షణ తరగతులు ఉంటాయని అయ్యన్నపాత్రుడు తెలిపారు. వచ్చే శనివారం కూడా సభ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. బిల్లులు, చర్చలకు సమయం లభించేలా రెండు పూటలా సభ నిర్వహిస్తామని చెప్పారు. ఎనిమిది బిల్లులు సహా, వివిధ ప్రభుత్వ పాలసీలకు ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదం లభించనుందని పేర్కొన్నారు.

## తెలంగాణలో 13 మంది ఐఏఎస్ ల బదిలీ

తెలంగాణలో మరోసారి ఐఏఎస్ లకు స్థానచలనం కలిగింది. రాష్ట్రంలో తాజా గా 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేశారు. పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శిగా స్మితా సబర్వాల్, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా శ్రీధర్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శిగా అనితా రామచంద్రన్, జీహెచ్ఎంసీ కమిషనర్ గా ఇలంబర్తి, ట్రాన్స్ కో సీఎండీగా కృష్ణ భాస్కర్, రవాణా శాఖ కమిషనర్ గా సురేంద్ర మోహన్ ను నియమించారు. ఆరోగ్యశ్రీ సీఈవోగా శివశంకర్, పంచాయతీరాజ్ డైరెక్టర్ గా సృజన, ఆయుష్ డైరెక్టర్ గా చిట్టెం లక్ష్మి, ఇంటర్ విద్య డైరెక్టర్ గా కృష్ణ ఆదిత్య, కార్మిక శాఖ కమిషనర్ గా సంజయ్ కుమార్, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, ఆబ్కారీ శాఖ డైరెక్టర్ గా హరికిరణ్ లను నియమిస్తూ నేడు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆరోగ్యం బాలే.. నేను రాలేను

- మొదటి పేజీ తరువాయి

భుజంగరావు, తిరుపతన్న జ్యుడిషియల్ రిమాండ్‌లో భాగంగా ప్రస్తుతం జైల్లో ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు కేవలం అధికారులను మాత్రమే విచారించిన పోలీసులు.. ఫస్ట్ టైమ్ ఓ రాజకీయ నేతకు నోటీసులు ఇవ్వడం స్టేట్ పాలిటిక్స్ లో తీవ్ర చర్చనీయాశంగా మారింది. ఈ కేసులో నిందితుడైన తిరుపతన్న, చిరుమర్తి లింగయ్య మధ్య పలుమార్లు సంభాషణ జరిగినట్లు గుర్తించిన పోలీసులు.. ఈ మేరకు చిరుమర్తికి నోటీసులు ఇచ్చారు. 2024, నవంబర్ 11న విచారణలో భాగంగా హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఏసీపీ ఆఫీస్‌కు రావాలని పోలీసులు ఆదేశించారు.

అనారోగ్యం కారణంగా చిరుమర్తి లింగయ్య పోలీసులు ఎదుట విచారణకు హాజరు కాలేదు. చిరుమర్తి విచారణ అనంతరం మరికొంత మంది రాజకీయ నేతలకు నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో ప్రచారం జరుగుతోంది. త్వరలోనే రాష్ట్ర రాజకీయాల్లో బాంబులు పేలాబోతున్నాయంటూ

ప్రభుత్వ పెద్దలు కామెంట్లు చేస్తోన్న నేపథ్యంలో.. స్టేట్ పాలిటిక్స్‌లో తీవ్ర దుమారం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసులు విచారణ స్పీడప్ చేయడం చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు ఇవ్వడంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో నెక్ట్స్ ఏం జరగబోతుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# డిసెంబర్ 1న జరిగే హైదరాబాద్ సభతో మాలలు సత్తా చాటాలి.

మంద రంజిత్ కుమార్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 11,** డిసెంబర్ 1 న హైదరాబాద్ లో వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే మాలల సింహ గర్జన సభను లక్షలాది మందితో జయప్రదం చేయాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మాలలు 30 లక్షల మంది ఉన్నారని రాష్ట్ర జనాభాలో రెండో స్థానంలో ఉన్నా మాలలను తక్కువచేసి చూపుతూ అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారనీ చెప్పారు. మాలల ఐక్యతతో రాజకీయ పార్టీలకు తడాఖా చూపించాల్సిన సమయం వచ్చిందన్నారు. డిసెంబర్ 1న హైదరాబాద్ లో నిర్వహించే మాలల సింహ గర్జన సభతో మాలలు సత్తా చాటాల నీ ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు.

## రక్తదాన శిబిరం : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో







**నవంబర్ 11 (సి కె న్యూస్)** చేగుంట చేగుంట మండల కేంద్రంలో సోమవారం నాడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం చేసి ప్రాణదాతలుగా ఉండాలని రక్తదానం చేసినట్లయితే ఒక నిండు ప్రాణాన్ని నిలబెట్టిన వారమవుతామని రక్త దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ప్రముఖ సంఘ సేవకులు ఆయిత పరంజ్యోతి అన్నారు, చేగుంట మండల కేంద్రంలోని విశ్రాంతి ఉపాధ్యాయ భవనంలో లైన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో ఆయుష్మాన్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు, రక్తదాన శిబిరాన్ని స్థానిక తహసిల్దార్ నారాయణ సందర్శించారు రక్తదానంలో పాల్గొనే రక్తదానం చేసిన జూకంటి రాజా గౌడ్, ఆయుధ రఘువంశిలకు ఆయన పళ్ళ రసం బిస్కెట్లను అందజేశారు, అనంతరం తహసిల్దార్ నారాయణ, సంఘసేవకులు పరంజ్యోతి మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఓ వ్యక్తి ఆపదలో ఉన్నప్పుడు డబ్బు ఇవ్వవచ్చు కానీ అత్యవసర సమయంలో రక్తాన్ని ఇవ్వలేమని ఇలాంటి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తే బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తాన్ని అందించే అవకాశం ఉంటుందని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషకరమని వారు అన్నారు, ఇలాంటి కార్యక్రమాలలో యువకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్, అయిత పరంజ్యోతి, విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు నర్సింలు, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు నాగరాజు, లయన్స్ క్లబ్ చేగుంట అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి రామచంద్రం, కోశాధికారి సతీష్,

## నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో అప్రమత్తం గా ఉండాలి :

- వరంగల్ మల్టీ జోన్ - 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి.
- ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ
- ఏజెన్సీలో కమ్యూనిటీ పోలీసింగ్ ను ప్రోత్సహించాలని సూచన.
- పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశీలన
- స్థానిక పోలీస్ అధికారులకు అభినందనలు.



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 11,**నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలని, గోదావరి తీర ప్రాంతాలలో మరింత నిఘా పెంచాలని, ఏజెన్సీ ప్రాంత పోలీస్ స్టేషన్ల పరిధిలో కమ్యూనిటీ పోలీసింగ్ ను ప్రోత్సహించాలని వరంగల్ మల్టీ జోన్ వన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. సోమవారం ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఆయన, స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దిన సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ రాజ్ కుమార్ లను ఐ జి చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. ముఖ్యంగా కమ్యూనిటీ పోలీసింగ్ ను ప్రోత్సహిస్తూ ఏజెన్సీ గ్రామాల్లోని యువతను అసాంఘిక కార్యకలాపాల వైపు వెళ్లకుండా, గ్రామాలలో యువతకు వారి అభిరుచుల మేరకు విద్య ఉపాధి మార్గాల వైపు నడపాలని సూచించారు. కార్యక్రమంలో ఏడూళ్ళ బయ్యారం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 11,**భారతరత్న పురస్కార గ్రహీత, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన వ్యక్తి, పరిపాలన దక్షకుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని అన్నారు. 11 ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపు కానీ ఏటా 11వ తేదీన జాతీయ విద్య దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మైనార్టీ వర్గాల్లో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అగ్రస్థానంలో నిలుస్తారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా మరియు రాజకీయవేత్తగా అనేక సేవలందించారన్నారు. ఆజాద్ మైనార్టీ అభ్యున్నతికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు,జిల్లా అధికారులు, మైనార్టీ సంఘ నాయకులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలు ఉన్నంతవరకు ఎర్రజెండా వారి హక్కుల కోసం పోరాటం సాగిస్తుంది

- ఎస్.కె సాబీర్ పాష, ( జిల్లా కార్యదర్శి).
- బి అయోధ్య (సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు)



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం 11,**పేద ప్రజలు ఉన్నంతవరకు వారి హక్కుల కోసం సిపిఐ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని అధికారం ఉన్నా లేకున్నా పేద ప్రజల పక్షాన వారికి అండగా నిలుస్తుందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి .అయోధ్య పిలుపునిచ్చారు. సోమవారం నాడు కరకగూడెం మండల జనరల్ బాడీ సమావేశం వంగరి సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్కే సాబీర్ పాష హాజరై మాట్లాడుతూ.. కమ్యూనిస్టు ఆవిర్భవించి వంద సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ప్రతి గ్రామంలో సిపిఐ జెండా తోరణాలు ఎగురవేయాలని, పార్టీ ప్రజాసంఘాల నిర్మాణం మహిళలు విద్యార్థులు, యువకులు నూతన కమిటీల నిర్మాణం చేపట్టాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను క్రోడీకరించి నాలుగు చట్టాలుగా తయారు చేసిందని దీనివలన ఎన్నో సంవత్సరాలుగా పోరాటం కొనసాగించి తయారు చేసుకున్న 44 చట్టాలను ప్రభుత్వం తూట్లు పొడిచిందని వారు ఆరోపించారు ఇది కార్మికులకు అన్యాయం అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.

పోస్టల్ ,రైల్వే, బొగ్గు ఇలా ఒక్కొక్కటిగా ప్రవేట్ పరం చేస్తూ నారని వారు ఆరోపించారు.

సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడే వామపక్ష ,ప్రజాతంత్ర, ప్రజాస్వామ్యవాదులపై కేంద్రం కావాలని కుట్రపూరితంగా కేసులలో ఇరికిస్తున్నారని వారు అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజాస్వామ్య హక్కుల కోసం మనమందరం ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మాట్లాడుతూ.... పేద ప్రజల హక్కుల కోసం ఎర్రజెండా నిరంతరం పనిచేస్తుందని కులం, మతం, ప్రాంతం లేకుండా, అంతా ఐక్యమహిత్యంగా అన్నదమ్ముల జీవించాలని, మన హక్కుల కోసం మనమే పోరాటం కొనసాగించాలని మీకు అండగా కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు పనిచేస్తుందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని డిసెంబర్ 26న పార్టీ పుట్టి వంద సంవత్సరాల అయిన సందర్భంగా సిపిఐ శత జయంతి ఉత్సవాల్లో ఘనంగా నిర్వహించాలని దీనికి మీరందరూ పాల్గొనాలని ఆరు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మున్న లక్ష్మీ కుమారి, జిల్లా సమితి సభ్యులు గడ్డం మనోహరాచారి, పినపాక మండల కార్యదర్శి పద్మనాభ రాజు, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు బాడిశ సతీష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి, సిపిఐ సీనియర్ నాయకులు బోడ ముత్తయ్య, నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు తదితరులు హాజరైనారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం.



- మానవత్వం చాటుకున్న "సమాచారం గ్రూప్ సభ్యులు"
- ధన్యవాదాలు తెలిపిన బాధిత కుటుంబం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 11:** తురుబాక గ్రామానికి చెందిన వాంకుడోత్ వంశీ (19) , స్ప్లిన్ డామేజ్ అవ్వడంతో ఇంటర్నల్ బ్లీడింగ్ జరిగింది. వంశీకి చిన్నప్పుడే తండ్రి చనిపోయాడు. తల్లి కూలీ పని చేసుకుంటుంది. రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబం కావడంతో దాతల సహకారం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న సమాచారం గ్రూప్ అడ్మిన్ , సమాచారం గ్రూపు వేదికగా సభ్యులను సాయం చేయాలని కోరడంతో, 11050/- వేల రూపాయలు సమాచారం గ్రూప్ ద్వారా దాతలు అందజేశారు. సోమవారం వంశీ కుటుంబ సభ్యులకు ఈ నగదు ను అందజేశారు. ఈ సందర్భంగా వంశీ కుటుంబీకులు, సమాచారం గ్రూప్ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ విజ్జిగిరీ రాజా కిరణ్, మీసాల గోపి, రవులపల్లి శ్రీనివాసరావు, ఉసా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# చేగర్శల నుండి టీ కొత్తగూడెం వరకు రోడ్డు బాగు చేయాలని, బస్ సౌకర్యం కల్పించాలని,

**ఏవో కి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్( ప్రజాపందా )వినతి.**

**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 11,**చేగర్శల నుండి టీ కొత్తగూడెం వరకు రోడ్డు బాగుచేయాలని, బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవోకి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా మణుగూరు డివిజన్ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. మధుసూదన్ రెడ్డి, డివిజన్ నాయకులు చెట్టిపెల్లి. నాగేశ్వరరావు లు మాట్లాడుతూ చేగర్శల నుండి టీ కొత్తగూడెం వరకు రోడ్డు అధ్వానంగా తయారై ఆ రోడ్డు గుండా ప్రయాణం చేయాలంటే భీమవరం, టీ కొత్తగూడెం, అక్కెనపల్లి మల్లారం, ఎస్టీ కాలనీ తదితర గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా రవాణా సౌకర్యం లేకపోవడం వలన ఆయా గ్రామాల ప్రజలు బయటి ప్రాంతాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కావున సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమస్యల పట్ల దృష్టి పెట్టి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇప్పటికే ఈ సమస్యలపై స్థానిక శాసనసభ్యులు దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ సమస్యలను ఈరోజు ఏవో ద్వారా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ సమస్యల పట్ల సంబంధిత అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రజా ఆందోళన నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో చిట్టిమల్ల. ప్రసాదు, శెట్టి పెల్లి. ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి-పినపాక ఎంఈఓ నాగయ్య



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 11,** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సైతం ఉన్నతంగా రాణించాలని పినపాక మండల ఎంఈఓ నాగయ్య అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బయ్యారం సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియమ్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన క్రీడా పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతు ధర ఇవ్వని రైస్ మిల్లులపై కఠిన చర్యలు సబ్ కలక్టర్ అమిత్ నారాయన్



**వేములపల్లి సీకే న్యూస్ నవంబర్ 11:**రైతులు తీసుకు వచ్చేటట్టువంటి ధాన్యానికి రైస్ మిల్ యజమానులు ప్రభుత్వం ప్రకటించినటువంటి 2400 మద్దతు ధర కంటే ఒక్కరూపాయ తక్కువ ఇచ్చిన అట్టి రైస్ మిల్లుపై మరియు యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని మిర్యాలగూడ డివిజన్ సబ్ కలక్టర్ అమిత్ నారాయణ అన్నారు.సోమవారం మండల పరిధిలోని ఇటిక్యాల(శెట్టిపాలెం)శివారులోని రైస్ మిల్లుల వద్దకు ఉదయాన్నే చేరుకుని ధాన్యం అమ్మకానికి వచ్చిన రైతులను వారి ధాన్యాన్ని ఎ దరకు కొంటున్నారు ట్రాక్టర్ లు వెంటనే అన్లోడ్ చేస్తున్నారా చేయడం లేదా అని అడగడం తో కొంతమంది రైతులు మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటువంటి రైస్ మిల్లర్స్ అందరూ సిండికేట్ గా మారి మద్దతు ధర కల్పించకపోవడంతో రైతులు ధర్నా చేయడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వచ్చి మద్దతు ధర కల్పించాలని చెప్పి వెళ్లిన గంటలోపే ధర తగ్గించారని చెప్పడంతో సబ్ కలెక్టర్ రైస్ మిల్లుల యజమానులను కలిసి ఎట్టి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి మద్దతు ధర కల్పించాలని లేనియెడల సీరియస్ యాక్షన్ ఉంటుందని చెప్పారు ఆయన వెంట స్థానిక డిఎస్పి రాజశేఖర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

## గోల్యతండా అంగన్వాడీ కేంద్రానికి టేబుల్ ఫ్యాన్ అందజేత

దాతలు భూక్యా సురేష్ సోనియా దంపతులు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 11,**ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి మండలం గోల్యతండా గ్రామం లోని అంగన్వాడీ కేంద్రానికి గ్రామానికి చెందిన భూక్యా సురేష్ సోనియా దంపతులు టేబుల్ ఫ్యాన్ అందించారు. అంగన్వాడీ టీచర్ ఇందిరా, ఆయా వి. చాంది భూక్యా సురేష్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# సింగరేణి నిధులతో టేకులపల్లి మండల కేంద్రం నుండి కే ఓ సి వరకు రహదారి నిర్మాణాన్ని చేపట్టాలి

- లేనిపక్షంలో కే ఓ సి నుండి వచ్చే లారీలను అడ్డుకుంటాం
- సింగరేణి యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు
- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 11,** సేవాలాల్ సేన టేకులపల్లి మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ టేకులపల్లి మండల కేంద్రం నుండి కోయగూడెం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ వరకు ఉన్న రోడ్డును సింగరేణి నిధులతో వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో కొయ్యగూడెం ఓపెన్ కాస్ట్ నుండి వచ్చే లారీలను అడ్డుకుంటామని అన్నారు సింగరేణి యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు మండల కేంద్రం నుండి కోయగూడెం ఓపెన్ కాస్ట్ వరకు నిత్యం బొగ్గు రవాణా కొనసాగుతూ ఉంటుంది బొగ్గు రవాణా చేసే వాహనాల కారణంగా రహదారి గుంతల మయం కావడంతో దుమ్ము దూళి అధికంగా వెలువడుతు స్థానిక ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుకుంటున్నారని అన్నారు కనీసం దుమ్ము లేస్తున్న ప్రదేశాల్లో ట్యాంకర్లతో నీళ్లు కూడా కొట్టకపోవడం చాలా దారుణమని అన్నారు నిత్యం దుమ్ము ధూళితో స్థానిక ప్రజలకు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని సింగరేణి యాజమాన్యం మండలంలో ఉన్న ప్రజల అందరి కొరకు మండల కేంద్రంలో క్యాన్సర్ క్యాంపు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు నెలరోజుల వ్యవధిలో టేకులపల్లి మండల కేంద్రం నుండి కోయగూడెం ఓపెన్ కాస్ట్ వరకు రహదారి నిర్మాణం చేపట్టకపోతే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఆందోళనలు ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్ జిల్లా ప్రచార కార్యదర్శి జరుపల లాలు నాయక్ యువసేన మండల ప్రధాన కార్యదర్శి బోడ శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఇల్లెందు ఏరియాలో పర్యటించిన సింగరేణి జిఎం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 11,** సింగరేణి ఇల్లెందు ఏరియాలో జిఎం (సెక్యూరిటి) చందా లక్ష్మినారాయణ సోమవారం విస్తృతంగా పర్యటించారు. కోయగూడెం ఉపరితల గని, జేకే5 ఉపరితల గనుల చెక్ పోస్ట్ లను అదే విధంగా ఏరియా లోని వి.టి.యస్ నందు సెక్యూరిటీ పరమైన ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆయా పోస్టులలో రికార్డులను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సెక్యూరిటీ సిబ్బంది విధులు ఎంతో బాధ్యతాయుతమైనవని, ఎల్లప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ నిబద్ధతతో పనిచేయాలని, భద్రతపరంగా సంస్థ యొక్క ఆస్తులను కాపాడాలని, అన్యాక్రాంతం కాకుండా అనునిత్యం పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకొని విధులు నిర్వహించాలని, సెక్యూరిటీ సిబ్బంది డ్యూటీ సమయంలో తమకు కేటాయించిన సెక్యూరిటీ పోస్టులను వదిలి బయటకు వెళ్ళరాదని, విధులలో కఠినంగా వ్యవహరించి సంస్థ ఆస్తులను కాపాడాలని తెలిపారు.

తదుపరి జిఎం(సెక్యూరిటీ) గా నూతనంగా బాధ్యతలు స్వీకరించి ఇల్లందు ఏరియాకు మొదటి సారిగా వచ్చిన సందర్భంగా చందా లక్ష్మినారాయణను ఏరియా జీఎం జాన్ ఆనంద్ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం ఏరియాలో నిర్వహిస్తున్న సెక్యూరిటీ పరమైన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఓయస్డి వి.కృష్ణయ్య, డిజియం (పర్సనల్) జివి మోహన్ రావు, క్వాలిటీ అధికారి రామదాసు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, గుర్తింపు సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే.సారయ్య తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం .

బద్దం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 11.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని. సంగం గ్రామంలో భీమిలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి. రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి .స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు .

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో 500 మంది మహిళలతో కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని పాలాభిషేకం నిర్వహించినారు. . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ సభ్యులు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.?

## తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్. జిల్లా అధ్యక్షుడు కురిమెల్ల శంకర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 11,** భద్రాద్రి కొత్తగూడెం చుంచుపల్లి మండల పరిధిలోని బాబు క్యాంపు రజబలి భవన్ లో తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది ఈ యొక్క సమావేశంలో ఎన్ యు జె ( ఐ ) జాతీయ అధ్యక్షులు రాజ్ బీహార్ మరియు టీజేఎంయు రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో నియమించారు. ఈ సమావేశం లో కురి మెల్ల శంకర్. జిల్లా అధ్యక్షుడు.. మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన పదవి న్యాయం చేస్తానని యూనియన్ ముందుకు తీసుకెళ్తానని విలేకరుల సంక్షేమ పథకాలు అందే విధంగా వారికి అక్రేషన్ ఇప్పిచ్చే విధంగా నా సహాయ శక్తుల పనిచేస్తానని ఈ సమావేశంలో మాట్లాడటం జరిగింది ఈ సమావేశంలో భద్రాద్రి జిల్లా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుమ్మాపురం సత్యనారాయణ.. కత్తి బాలకృష్ణ. జక్కుల పాల్గొన్న. విష్ణువర్ధన్.. ప్రవీణ్. ప్రేమ్. జిల్లాలోని అన్ని మండలాల రిపోర్టర్లు పాల్గొన్నారు..

## సిపిఐ పార్టీ శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కమటం వెంకటేశ్వరరావు
- పేదల, కష్టజీవుల, కార్మికుల, పార్టీ సిపిఐ
- సిపిఐ మండలం కార్యదర్శి అనంతనేని సురేష్




**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 11,** అశ్వాపురం మండలం ఈ రోజు స్థానిక సిపిఐ కార్యాలయంలో, జి ఆర్ అధ్యక్షతనలో జరిగిన సిపిఐ ప్రజాసంఘాల విస్తృత సమావేశంలో, ముఖ్యఅతిథిగా పాల్గొన్న, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు అనంతరం వారు మాట్లాడుతూ,

సిపిఐ వందేళ్ల చరిత్ర అని మరో వందే ఏళ్లయినా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్నపార్టీ, సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదనిస్పష్టం చేశారు, సేవలందించేందుకు పురుడు పోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలని, రానున్న రోజులలో కమ్యూనిస్టు పార్టీ పూర్వవైభం పోసుకుంటుందని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్,

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, అమీర్ధ మాజీ సర్పంచ్ బండ్ల సీతమ్మ,

సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు, కొండపర్తి ప్రసాద్, మేలపుర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, అక్కినపల్లి నాగేంద్రబాబు,

ట్రాలీ యూనియన్ కార్యదర్శి గంట క్రాంతి కుమార్ రెడ్డి, ఆటో యూనియన్ అధ్యక్షులు కోటి, సర్వకృష్ణ, ముద్దిశెట్టి నరసింహారావు,చెలికని శ్రీనివాసరావు, రెడ్డిబోయినవెంకన్న, కంగాల వెంకటేశ్వర్లు,

మహిళా నాయకులు, తెల్ల వెంకటరమణ, తేజావత్ జయమ్మ, వీరబోయిన జయంతి, బెజ్జనబోయిన నాగమణి, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## రూ. 2.90 కోట్ల విలువ గంజాయి కాల్చివేత.

- భద్రాచలం ఎక్సైజ్ పోలీస్‌లోని 1160 కేజీల గంజాయి దగ్ధం.
- రూ.2.90 కోట్ల విలువ చేసే 1160 కిలోల గంజాయిని సోమవారం కాల్చివేయించామని ఖమ్మం జి ల్లా డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి తెలిపారు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 11,** భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో 35 కేసుల్లో పట్టుబడిన గంజాయిని కాల్చివేతకు డిస్పోజల్ అధికారిగా డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి అదేశాలు ఇచ్చారు. భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 35 కేసుల్లో పట్టుబడిన 1160 కేజీల గంజాయిని ఏడబ్ల్యుఎం కన్సటింగ్ లిమిటెడ్ తల్లేడ మండలం గోపాల్‌పేట్ లో ఉన్న దహన కేంద్రంలో గంజాయిని కాల్చివేసిట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

గంజాయిని దగ్ధం సమయంలో ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టేంట్ కమిషనర్ గణేష్, భద్రాది కొత్తగూడెం ఎక్సైజ్ సూపరిండెంట్ జనాయ్య, భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ రహీమ్ ఉన్నీషా బేగం ఉన్నారు. గంజాయిని ద%-%హనం చేయడానికి ప్రయత్నాలు చేసిన ఖమ్మం జిల్లా ఎక్సైజ్ అధికారులను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన "ఎమ్మెల్యే పాయం"

మొరంపల్లి బంజర వేదికగా పి ఎ సి ఎస్ ఆధ్వర్యం లో ప్రారంభం...!!

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),**

**నవంబర్ 11,** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర సొసైటీ%ళ%పి ఎ సి ఎస్%ఠ% ఆధ్వర్యంలో...సంబధిత అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో నూతన లి"ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని" ప్రారంభించిన నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ...మండల సంబధిత అధికారులు-పి.ఏ.సి.యస్ సంబధిత ప్రజాప్రతినిధులు...స్థానిక రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు యువజన కాంగ్రెస్ శ్రేణులు-పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి.

- ఇవ్వకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తాం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు 11.**

యాదాద్రి భువనగిరి జిల్లా విద్యార్థులకు ఇవ్వడానికి7వేల కోట్లు ఉండవు కానీ మూసికి లక్ష 50 వేలు కోట్లు ఉంటాయాలి పల్లగొర్ల మోదీరాందేవ్

చౌటుప్పల్ గాంధీ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎడ్ల మాలింగం అధ్యక్షతన బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు బకాయిలు 7వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మద్యానికి మంత్రి ఉంటాడు గాని విద్యకు మంత్రి లేకపాయ విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవు కానీ మూసి ప్రాజెక్టుకు మాత్రం లక్ష 50 వేల కోట్లు ఉంటాయా విద్యార్థుల సమస్యలు అంటే ఈ ప్రభుత్వానికి దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా ఉన్నది కమిషన్లు వచ్చే వాటికి డబ్బులు ఇస్తూ విద్యార్థుల మీద కమిషన్ రాదని విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారు గురుకులలో మెరుగైన వసతులు లేక ఇప్పటికి రాష్ట్రవ్యాప్తంగా 75 మంది చనిపోయిన ఈ ప్రభుత్వం మాత్రమే స్పందిస్తలేదు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే త్వరలో సీఎం ఇంటిని ముట్టడించి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీ యువజన సంఘం కన్వీనర్ ఎడ్ల మహాలింగం, హరికృష్ణ, వీరేందర్, మహదేవ్, నిఖిల్, భాస్కర్, మణికంఠ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు మద్దతు ధర ఇవ్వని రైస్ మిల్లులపై కఠిన చర్యలు జేసీ శ్రీనివాస్,సబ్ కలక్టర్ అమిత్ నారాయన్



**వేములపల్లి సీకే న్యూస్ నవంబర్ 11:** రైతులు తీసుకు వచ్చేటట్టువంటి ధాన్యానికి రైస్ మిల్ యజమానులు ప్రభుత్వం ప్రకటించినటువంటి 2400 మద్దతు ధర కంటే ఒక్కరూపాయ తక్కువ ఇచ్చిన అట్టి రైస్ మిల్లుపై మరియు యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని జేసీ శ్రీనివాస్,మిర్యాలగూడ డివిజన్ సబ్ కలక్టర్ అమిత్ నారాయణ అన్నారు.సోమవారం మండల పరిధిలోని ఇటిక్యాల(శెట్టిపాలెం)శివారులోని రైస్ మిల్లుల వద్దకు ఉదయాన్నే చేరుకుని ధాన్యం అమ్మకానికి వచ్చిన రైతులను వారి ధాన్యాన్ని ఎ దరకు కొంటున్నారు ట్రాక్టర్ లు వెంటనే అన్లోడ్ చేస్తున్నారా చేయడం లేదా అని అడగడం తో కొంతమంది రైతులు మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటువంటి రైస్ మిల్లర్స్ అందరూ సిండికేట్ గా మారి మద్దతు ధర కల్పించకపోవడంతో రైతులు ధర్నా చేయడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వచ్చి మద్దతు ధర కల్పించాలని చెప్పి వెళ్లిన గంటలోపే ధర తగ్గించారని చెప్పడంతో జేసీ,సబ్ కలెక్టర్ రైస్ మిల్లుల యజమానులను కలిసి ఎట్టి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి మద్దతు ధర కల్పించాలని లేనియెడల సీరియస్ యాక్షన్ ఉంటుందని చెప్పారు వారి వెంట స్థానిక డిఎస్పి రాజశేఖర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఎస్ రావు ఆధ్వర్యంలో కొనసాగుతున్న క్రికెట్ పోటీలు.

నాలుగో రోజు ఎలక్ట్రిసిటీ జట్టు విజయం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 11 ,**
డాక్టర్ బి.ఎస్.రావు ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా విఐపి డిపార్ట్మెంటల్ క్రికెట్ టోర్నమెంట్ నాలుగో రోజు కొత్తగూడెం ప్రకాశం మైదానంలో కొనసాగింది. సోమవారం మీడియా -1 జట్టు, ఎలక్ట్రిసిటీ జట్టు మధ్య పోటీ నిర్వహించారు. తొలుత టాస్ గెలిచిన మీడియా-1 జట్టు బ్యాటింగ్ ఎంచుకొని, నిర్ణీత 20 ఓవర్లలో 165/7 పరుగులు చేసి, 166 పరుగుల విజయ లక్ష్యాన్ని ఎలక్ట్రిసిటీ జట్టు ముందు ఉంచింది.అనంతరం బ్యాటింగ్ చేసిన ఎలక్ట్రిసిటీ జట్టు 19 ఓవర్లలో 166/5 పరుగులు సాధించి విజయ బావుటా ఎగురవేసింది.మీడియా-1 జట్టు నుంచి సంసాన్ (39), రాజేష్ (38) ఇమ్రాన్ షేక్ (28) అత్యధిక పరుగులు చేశారు. ఎలక్ట్రిసిటీ జట్టు నుంచి జి. కృష్ణ (69),కృష్ణారావు(42)అత్యధిక పరుగులు అందించి జట్టు విజయానికి కృషి చేశారు.మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన జి.కృష్ణకు ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కోచ్ సన్నీ శోబస్, జాన్సన్ డేవిడ్(బాబు), ఆర్గనైజర్ మడికంటి నవీన్, పెద్దపల్లి కిరణ్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఎంపైర్లుగా పి.భార్గవ్,కిరణ్ వ్యవహరించారు.

# విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగుల పై సమీక్షా సమావేశం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), నవంబర్ 11,**
సింగరేణి సంస్థ సి అండ్ ఎండి ఎన్. బలరామ్ ఆదేశాల మేరకు కొత్తగూడెం రీజియన్ నందు విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగుల కౌన్సిలింగ్ ,రోజు వారీ విధులకు హాజరయ్యేందుకు తీసుకునే క్రమశిక్షణా చర్యల పై కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డైరెక్టర్ (పి అండ్ పి) అండ్ పా జి.వేంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యం లో సమీక్ష నిర్వహించారు.

ఈ సంధర్భము గా కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాల వారిగా 2024 సంవత్సరం లో విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు నిర్వహించే కౌన్సిలింగ్, తీసుకునే క్రమశిక్షణా చర్యల పై సమీక్షించి విధులకు గైర్హాజరు అయ్యే ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో కలసి కౌన్సెల్లింగ్ నిర్వహించాలని తద్వారా ఉద్యోగి రోజు వారిగా విధులకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. 2024 సంవత్సరం లో ఇప్పటి వరకు అనధికారంగా 75 మస్టర్లు కంటే తక్కువ ఉన్న విధులకు గైర్హాజరు అయ్యే మొత్తం 202 మంది ఉద్యోగులను గుర్తించామని అందులో మణుగూరు ఏరియా నుండి 79 ఉద్యోగులు, ఇల్లందు ఏరియా నుండి 9 మంది, కొత్తగూడెం ఏరియా నుండి 114 మంది ఉద్యోగులు ఉన్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిఎం(ఐఆర్ అండ్ పిఎం) కవితా నాయుడు, ఏజిఎం(ఐఈడి) బొజ్జ రవి, కొత్తగూడెం ఏరియా ఎస్ఓ టు జిఎం కోటి రెడ్డి, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.


# గుత్తేదారుడి పై చర్యలు తీసుకోవాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 11,**
జిల్లా ఐటీడీఏ పరిధిలోని మణుగూరు,అశ్వ పురం, పినపాక, కరకగూడెం మండలాలలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు,గురుకులాలు, పీఎంఎచ్ హాస్టల్ కూరగాయలు, గుడ్లు,మాంసం సరఫరా చేసే గుత్తేదారుడు ఆరే శంకరయ్య పై చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ (జేఏసి)భద్రాచలం ఐటీడీఏ పీఓకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సమన్వయ కమిటీ నేతలు పేర్కొంటూ గుత్తేదారుడు ఆశ్రమ గురుకుల హాస్టల్ లో సరైన సమయానికి మెనూ ప్రకారం నాణ్యమై నటువంటి కూరగాయలు, గుడ్లు,మాంసం సరఫరా చేయడం లేదని నాసిరకం వస్తువులు సరఫరా చేస్తున్నాడని ఆ గుత్తేదారుడు కాంట్రాక్టు వెంటనే రద్దు చేయాలని పిఓ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ యొక్క వినతి పత్రం ఇచ్చిన వారిలో లిఆదివాసి పొలిటికల్ జెఏసి రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, జీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్య నారాయణ, తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి,రాష్ట్ర సీనియర్ నాయకులు పోడియం నరేంద్ర కుమార్, ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు ఇరుప ప్రకాష్ మరియు సబక నాగేశ్వరరావు కోర్స వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే తెల్లం'ను కలిసిన సిరిగుండం గ్రామస్తులు.

- సిరిగుండం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టాలని విజ్ఞప్తి...!!




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 11,**
దుమ్ముగూడెం మండలం, నారాయణరావు పేట గ్రామ పంచాయతీ పరిధి లోగల వలస ఆదివాసి గ్రామమైన 'సిరిగుండం' లో సైతం "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే"లి కార్యక్రమాన్ని చేపట్టాలని ఆ గ్రామ ఆదివాసులు "గిరిజన సంఘం" ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయం వేదికగా శాసనసభ్యులు "డా?? తెల్లం వెంకటరావు"ని కలిసి వినతిపత్రాలు అందజేశారు.
ఈ సందర్భంగా వలస ఆదివాసీలు విన్నవిస్తూ...
గత 30 సంవత్సరాల పై బడి సిరిగుండం గ్రామంలో నివాసం ఏర్పరచుకొని సాగుచేస్తూ, కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మమ్మల్ని కనీసం మనుషులుగా కూడా గుర్తించే పరిస్థితి లేదని, ఇక్కడే జీవిస్తున్నామని అలాగే ఇక్కడే మా శ్వాసలు కూడా వదులుతామని తమ ఆవేదన ఎమ్మెల్యే ముందు వ్యక్తపరిచారు. దీనిపై స్పందించిన భద్రాచలం శాసనసభ్యులు... ప్రజా సేవకులు సిరిగుండం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే జరిగేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని అందుకు సంబంధించి అధికారులతో మాట్లాడతానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సరియం కోటేశ్వర రావు- సోయం నరసింహారావు- ఉబ్బా సీతారామయ్య- సిరిగుండం గ్రామస్తులు సవలం పుల్లయ్య, మడకం రమేష్ మడకం నందా కోవాసి ఉంగమ్మ-బాడిస రామలక్ష్మి మడివి దేవమ్మ మడకం దేవరాజ్-మడివి సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు...!!

# కులం పేరుతో దూషించిన అధికారిని సస్పెండ్ చేయాలి

**లంబాడీల ఐక్యవేదిక స్టేట్ కో-ఆర్డినేటర్ రమేష్ నాయక్ డిమాండ్**



**సి కె న్యూస్ ప్రతినిధి హిమాయత్‌నగర్:** కులం పేరుతో దూషించిన పోలీస్ గృహ నిర్మాణ సంస్థ ఎండీ రమేశ్ రెడ్డిపై విచారణ చేపట్టి వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలని లంబాడీల ఐక్యవేదిక స్టేట్ కో-ఆర్డినేటర్ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం బషీర్ బాగ్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎస్టీ ఉద్యోగులను కులం పేరుతో దూశించిన రమేశ్ రెడ్డిని వెంటనే ఉద్యోగం నుంచి తొలగించి, ఉన్నత భావాలున్న సీనియర్ అధికారిని పోలీస్ గృహ నిర్మాణ సంస్థ ఎండీగా నియమించాలన్నారు. కుల దూషణకు పాల్పడ్డ రమేశ్ రెడ్డికి సహకరించిన తులసీధర్ రెడ్డి అక్రమంగా 6 అదనపు ఇన్చార్జి పోస్టులను నిర్వహిస్తూ అక్రమ ధనార్జనకు పాల్పడుతూ, అందులో రమేశ్ రెడ్డికి అందులో వాటా ఇస్తున్నారని ఆరోపించారు. ఈయనను వెంటనే ఉద్యోగం నుంచి తొలగించి, ఆస్తులపై విచారణ చేయాలన్నారు. అక్రమంగా ఈఈగా పదోన్నతి పొందిన అగ్రవర్ణ మహిళ, సివిల్ డిప్లొమా అర్హత కలిగిన సుప్రసన్నను రివర్షన్ చేయాలన్నారు. డిగ్రీ అర్హత కలిగిన ఎస్టీ ఉద్యోగులకు ఈఈగా పదోన్నతి కల్పించాలన్నారు. 30 సం.లుగా ఉద్యోగం చేస్తున్నవారిని పక్కన పెట్టి ఆంధ్రా ప్రాంతంలో పనిచేసి అక్కడే రిటైర్ అయి ఆర్.సి.కుమార్ అనే వ్యక్తికి పోలీస్ గృహ నిర్మాణ సంస్థలో జనరల్ మేనేజర్ పోస్టును కట్టబెట్టారని, ఈ పోస్టు పేరును ఫైనాన్షియల్ అడ్వైజర్గా మార్చి ప్రభుత్వ అనుమతి లేకపోయినా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నెలకు రూ.2.5 లక్షల జీతమిస్తూ నియమించారని ఆరోపించారు. సమస్యను రెండు రోజుల్లోగా పరిష్కరించకపోతే గవర్నర్, డిప్యూటీ సీఎం, చీఫ్ సెక్రటరీ, చీప్ ప్రిన్సిపల్ సెక్రటరీ(హోం శాఖ), డీజీపీ, గిరిజన ఎమ్మెల్యేలకు, కుల సంఘాలకు, ఎస్టీ కమిషన్, న్యూఢిల్లీ, ఎస్సీ, ఎస్టీ కమిషన్, హైదరాబాద్ కు తెలంగాణలో 100కు పైగా ఉన్న గోర్ బంజారా సంఘాలు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ IRS



**సి కె న్యూస్ ప్రతినిధి:** రాజ్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ని తెలంగాణ రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ %×=ా% , గురువా రెడ్డి, మరియు గంజి జగన్ బాబు కలిసి తెలంగాణ గవర్నర్ ని "వారధి" కార్యక్రమ ప్రారంభోత్సవానికి హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని తెలుగు మాట్లాడే ప్రజలు మరియు మహారాష్ట్ర ప్రజల మధ్య వాణిజ్యం, సంస్కృతి మరియు సంప్రదాయాలను ప్రోత్సహించే పరివర్తన సంస్థగా పనిచేస్తుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు భాగస్వాములు అయ్యి విజయవంతం చేయాలని కోరారు

# కాంగ్రెస్ లో చేరిన వైసిపి నాయకుడు..



**శ్రీకాళహస్తి, సి కె న్యూస్ ప్రతినిధి:**వైఎస్ఆర్సిపి శ్రీకాళహస్తి పట్టణ కమిటీ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. విజయవాడలో జరిగిన పార్టీ సమావేశంలో పిసిసి అధ్యక్షురాలు షర్మిలను కలిసి పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఆమె నియోజకవర్గం పార్టీ అధ్యక్షుడిగా ఆయనను ప్రకటించారు. దామోదర్ రెడ్డి ఒక ప్రకటన చేస్తూ తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, పదవి రావడానికి సహకరించిన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీని అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు చేస్తానని ప్రకటించారు...

# అర్జీ అందజేసిన ప్రతి బాధితునికి న్యాయం జరగాలి.



**జిల్లా కలెక్టర్ కు110 వినత**

**నరసరావుపేట: సి కె న్యూస్ ప్రతినిధి:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పీజిఆర్ఎస్ ) కు వచ్చే ప్రతీ ఫిర్యాదు పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన 110 మంది అర్జీదారులు తమ వినతులను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు అందించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం అవుతాయానే నమ్మకంతో నలుమూల ప్రాంతాల నుంచి అర్జీదారులు ఇక్కడకి వస్తుంటారని అన్నారు. అటువంటి వారి సమస్యలను సావధానంగా విని, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఆ పరిష్కారంతో అర్జీదారు సంతృప్తి చెందాలని సూచించారు.ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పరిష్కారం చూపాలని ఉద్బోదించారు.ఈ కార్యక్రమంలో ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమయ పాలన పాటించని వైద్యులు

- రోగులను ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువులు నీళ్లు తాగిస్తున్న వైద్యాధికారులు
- వైద్యాధికారులు సమయపాలన పాటించాలని నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ డిమాండ్




**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సాఫ్ట్ రిపోర్టర్ రంజిత్**
ఈ రోజుల్లో సమయం అందరికీ చాలా విలువైనది. అందరివీ బిజీ జీవితాలు. ఉరుకులు పరుగులమయం. చాలా మంది డాక్టర్లు నేడు సమయ పాలన పాటించడం లేదు. అది ప్రైవేటు ఆసుపత్రిలో కానీ ప్రభుత్వ ఆసుపత్రిలో కానీ చెప్పిన టైముకి రారు. పేషెంట్లు గంటల తరబడి క్యూలో నిలబడి కూర్చుని ఉన్నారుఅనే కనీస అవగాహన కుడా డాక్టర్లకు ఉండదు. రోగులు వృద్ధులు చిన్న పిల్లలు గర్భవతులు అంతసేపు కూర్చో లేక చాలా ఇబ్బ రిసెప్షనిస్ట్ ని సంప్రదించినప్పటికీ వారు కూడా సరైన సమాధానాలు ఇవ్వకపోవడం కానీ ఇంత జరుగుతున్న డాక్టర్లకు ఇవ్వేమీ పట్టవు. రోగులతో పాటు వచ్చే సహాయ కులు ఉద్యోగవ్యాపారాలలో కొంత బ్రేక్చేసుకుని వస్తారు. తక్కువ ఫీజుతీసుకునే వారి నుండి భారీఫీజులు వసూలు చేసే ఆసుపత్రులలో కూడా ఇదే పరిస్థితి. ప్రభుత్వ ఆసుపత్రులలో ఇదే తీరు. ఇదే తీరు సమయం విలువ ఎటువంటిదో డాక్టర్లు గుర్తించాలి. కేవలం వారిసమయం మాత్రమే కాదు పేషంట్స్ టైం కూడా విలువైనదే అని గ్రహించాలని బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు రవి రాజ రాథోడ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# సంత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు.....

**తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన వేణుగోపాల స్వామి ఆలయ భూ పరిరక్షణ కమిటీ సభ్యులు..**




**పెబ్బేరు నవంబర్11 (సి కే న్యూస్)**వనపర్తి జిల్లా పెబ్బేరు లో సంత స్థలంపై హైకోర్టు పట్టాదారులైన పూజారులకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో సంతస్థలం కాపాడుకోవడం కోసం వేణుగోపాలస్వామి భూమి పరిరక్షణ సంత సమితి సభ్యులు కార్యచరణను ప్రకటించారు. అందులో భాగంగా సంత పరిరక్షణ సమితి సభ్యులు ఐక్యతతో ఉద్యమం చేసి సంత స్థలాన్ని కాపాడుకుందామని ఆలయ భూమిని కాపాడాలంటూ..వేణుగోపాలస్వామి ఆలయ భూమిని పరిరక్షణకై వేణుగోపాలస్వామి ఆలయ భూమి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలోని పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి సంత పరిరక్షణ సమితి అధ్యక్షులు గోల్డ్ బాలస్వామి ఆధ్వర్యంలో తహసిల్దార్ లక్ష్మీకి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సంత పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ ఐక్యతతో ఉద్యమం చేసి సంత స్థలాన్ని కాపాడుకుంటామని అలాగే ఉన్నతాధికారులకు కూడా వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు.కార్యక్రమంలో సంత పరిరక్షణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తి ఆలయంలో తరగని భక్తుల రద్దీ...





శ్రీకాళహస్తి, సికె న్యూస్ ప్రతినిధి రాహు కేతు క్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వారాంతపు సెలవులు కావడంతో శనివారం నుంచి రద్దీ మొదలైంది. కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా తెల్లవారుజాము నుంచి భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో, ఆవరణలో భక్తుల సందడి కనిపించింది. కార్తీకమాసం సందర్భంగా స్వామి అమ్మవార్లకు అభిషేకాలు చేయించడానికి ఎక్కువమంది భక్తులు విచ్చేశారు. అంతేగాకుండా స్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి దూర ప్రాంతాల భక్తులు కూడా రావడంతో రద్దీ ఏర్పడింది. ఆలయం వెలుపల పలుచోట్ల భక్తులు దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది. రద్దీ ఎక్కువగా ఉండడంతో అధికారులు ఆలయంలో పలుచోట్ల గేట్లకు తాళాలు వేసి భక్తులతో పాటు అందరూ క్యూ లో వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు...

## జాతర విరాళాల రౌడీయిజం వద్దు...

- గంగమ్మకు రాజకీయ సిండికేట్...
- కేసులకు భయపడేది లేదు..
- ఎమ్మెల్యేకు సవాల్ విసిరిన మాజీ ఎమ్మెల్యే...




శ్రీకాళహస్తి, సికె న్యూస్ ప్రతినిధి డిసెంబర్ నెలలో జరిగే ఏడుగంగమ్మల జాతర కోసం స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి విరాళాల రౌడీయిజం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన వైసిపి కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఎమ్మెల్యేలు ఎవరూ గంగమ్మ జాతర ఉత్సవాల్లో జోక్యం చేసుకోలేదని అయితే సుధీర్ రెడ్డి పేరుతో విరాళాల బెదిరింపులు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల మద్యం సిండికేట్ ఏర్పడిందని, అదేవిధంగా గంగమ్మ సిండికేట్ తయారయిందని విమర్శించారు. వ్యాపారులు విరాళాలు ఇవ్వకుంటే గంజాయి, బంగారు నగల చోరీ కేసులు పెడతామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ప్రత్యేకమైన జాతరను రాష్ట్ర ప్రభుత్వ ఉత్సవంగా మార్పు చేయించామని, భగవంతుడి పేరుతో రౌడీయిజం చేయలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లో రౌడీయిజం పెరిగిందని, హత్యలు జరుగుతున్నాయని, గంజాయి అదుపులో లేదని ఆరోపించారు. తమ ప్రభుత్వంలో తప్పులు జరగడం వల్లనే ఓడించారని, వాటిలో కొన్ని అవాస్తవాలని చెప్పారు. విరాళాలు ఇవ్వకుంటే గంజాయి అమ్ముతున్నట్లు కేసులు పెడతామని పోలీసులు బెదిరిస్తూ వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసి గంజాయిని స్వాధీనం చేసుకోవాలని ఆయన సూచించారు. కనకదుర్గమ్మ ఆలయానికి 18.5%తో టెండర్ వేయగా ఈవో టెండర్ను రద్దు చేశారని, దాత ద్వారా పనులు చేయించినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దాత ఎవరో ప్రకటిస్తే సన్మానం చేస్తామన్నారు. లేదంటే కోర్టుకు వెళ్లి న్యాయం జరిగే విధంగా పోరాడుతామని తెలిపారు.

## అసెంబ్లీ సమావేశాల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే...



శ్రీకాళహస్తి, సికె న్యూస్ ప్రతినిధి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సోమవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను నిర్వహిస్తున్నది. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అంతేగాకుండా పలువురు పార్టీ నాయకులను కలిశారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణను కూడా కలిశారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత నియోజకవర్గంకు రాను...



# రైతు సంక్షేమమే ప్రభుత్వ సంకల్పం..

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- 27 రోజుల్లో రూ. 18 వేల కోట్ల రుణమాఫీ.. మాంత్రి
- విద్య, వైద్యానికి పెద్దపీట.. మంత్రి
- చిన్న వెంకటగిరి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైయిన్లు పనులకు శంఖుస్థాపన, లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్-11:
రాష్ట్ర ప్రభుత్వం రైతు కళ్ళల్లో ఆనందం చూడడానికి, రైతు సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలం చిన్నవెంకటగిరి గ్రామంలో పర్యటించి అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, లబ్ధిదారులకు కళ్యాణాలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.

మంత్రి ఈ సందర్భంగా చిన్నవెంకటగిరి గ్రామం ఎస్సి/బిసి కాలనీలో రూ. 13 లక్షల వ్యయంతో, ప్రాథమిక పాఠశాల వద్ద రూ. 21 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్, డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 37 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతు కళ్ళల్లో ఆనందానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీ చేపట్టిందని, 27 రోజుల్లోనే రూ. 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, ఇంకా13 వేల కోట్ల రుణమాఫీ డిశంబర్ మాసంలోగా పూర్తి చేస్తుందని అన్నారు. గతంలో ఇందిరమ్మ ప్రభుత్వం 19,36,000 ఇండ్లు కడితే, ఇప్పుడు మొదటి విడతగా 4,50,000 ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తుందని, రాబోయే 4 సంవత్సరాల్లో 20 లక్షల ఇండ్ల లక్ష్యంగా అందిస్తుందని అన్నారు.

ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని, పేదోడి పిల్లవాడికి మంచి విద్య అందేట్లు అనేక సంస్కరణలు చేపట్టిందని, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద రూ. 657 కోట్లు ఖర్చు పెట్టి, పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన చేసిందని అన్నారు. పూర్తి పారదర్శకంగా 40 వేల మందికి ప్రమోషన్లు, బదిలీలు చేపట్టిందని, మెగా డిఎస్సి ద్వారా 11 వేల 56 టీచర్ ఉద్యోగాల నియామకం చేసిందని మంత్రి అన్నారు. 40 శాతం మేర మెస్ చార్జీలు పెంచిందని, కాస్మెటిక్ చార్జీలు పెంపుదల చేసిందని మంత్రి తెలిపారు.

ఈ రేస్ కార్లలో అవకతవకలు జరిగాయని ప్రభుత్వం గుర్తించి, చట్ట ప్రకారం ప్రజాప్రతినిధిని ప్రశ్నించుటకు గవర్నర్ అనుమతికి 13 రోజుల క్రిందట లేఖ వ్రాసామని, ఇంకనూ బదులు రాలేదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం ప్రజా ధనాన్ని పెద్ద ఎత్తున దుర్వినియోగం చేసిందని, అవినీతి జరిగిన ప్రతిచోటా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని, దోషులు తప్పించుకోలేరని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఒలింపిక్స్ లో రాష్ట్రం నుండి బంగారు పతకం సాధన లక్ష్యంగా చర్యలు.....





- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- రాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకులాల పదవ జోనల్ స్థాయి విద్యార్ధినుల క్రీడా పోటీలను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ 11:
రాబోయే ఒలంపిక్స్ లో మన తెలంగాణ రాష్ట్రం నుంచి బంగారు పతకాలు సాధించే క్రీడాకారులను తయారు చేయడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

సోమవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి వైరా పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆవరణలో నిర్వహించిన పదవ జోనల్ స్థాయి విద్యార్థినుల క్రీడా పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 3 రోజుల పాటు జరిగే పదవ జోనల్ స్థాయి విద్యార్ధినుల క్రీడా పోటీలు నేడు ప్రారంభమయ్యాయని, ఖమ్మం ఉమ్మడి జిల్లా పరిధిలోని 14 సాంఘీక సంక్షేమ గురుకులాల్లోని సుమారు 1190 మంది పిల్లలతో వైరా పాఠశాలలో క్రీడా పోటీలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా 20 చోట్ల ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రభుత్వ పని తీరు ఎలా ఉందో గమనిస్తున్నారని మంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చి 11 నెలలు అవుతుందని, విద్యా, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 657 కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను కల్పించామని మంత్రి అన్నారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో పెండింగ్ ఉన్న టీచర్ల బదిలీలు, పదోన్నతులు, నియామక ప్రక్రియను పారదర్శకంగా ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 40 వేల మంది టీచర్లకు బదిలీలు పదోన్నతులు లభించాయని, మెగా డీఎస్సీ ద్వారా 11 వేలకు పైగా కొత్త టీచర్లు నియమించామని అన్నారు.

ఇందిరమ్మ రాజ్యం రాగానే ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ఉద్యోగస్తులకు ఒకటో తేదీ జీతాలు అందించామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు నిరుత్సాహానికి గురి కాకుండా కార్పోరేట్ కు దీటుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 150 కోట్లు ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలు నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. నవంబర్ 14న మరో 60 స్కూళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామని మంత్రి అన్నారు.

పేదలు ఇబ్బంది పడవద్దని ఆర్థికంగా భారం ఉన్నప్పటికీ మెస్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. ఆడపిల్లలకు ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు కాస్మోటిక్స్ చార్జీలను పెంచామని మంత్రి తెలిపారు. పేదలకు మంచి వసతులు కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

రాబోయే ఒలింపిక్స్ లో మన భారతదేశానికి తెలంగాణ రాష్ట్రం నుంచి బంగారు పతకాలు సాధించే విధంగా క్రీడలను ప్రోత్సహించాలని, చదువు ఒకటే కాకుండా క్రీడలలో కూడా విద్యార్థులకు శిక్షణ అందించాలని, చదువుకున్న విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఇటీవలే ప్రారంభించుకున్నామని, అదే విధంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి దోహదపడేలా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. చిన్న దేశం సౌత్ కొరియా 16 బంగారు పతకాలు సాధించిందని, అక్కడ విధానాలను పరిశీలిస్తూ, మేధావులను సంప్రదిస్తూ రాబోయే ఒలింపిక్స్ పోటీలో ఎక్కువ బంగారు పతకాలు సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

క్రీడలతో పాటు చదువుపై మంచి దృష్టి పెట్టి తల్లిదండ్రులకు, గురువులకు, మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకుని రావాలని, పదవ జోనల్ క్రీడా పోటీలు విజయవంతంగా పూర్తి కావాలని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, విద్య, వైద్యం, వ్యవసాయం పై మన జిల్లా మంత్రివర్యులు ప్రత్యేక దృష్టి సారించారని, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వస్తువుల కల్పనకు చర్యలు తీసుకున్నామని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత పెంచేందుకు కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. మంత్రి చొరవతో చాలా రోజులుగా పెండింగ్ ఉన్న డైట్, కాస్మొటిక్ ఛార్జీలను సైతం ప్రభుత్వం పెంచిందని అన్నారు.

ఖమ్మం జిల్లాలో పిల్లలకు ఆంగ్ల భాష బోధన, మధ్యాహ్న భోజన నాణ్యత, క్రీడల పట్ల మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని, అందులో భాగంగా ఈరోజు జోనల్ కార్యక్రమం పెట్టామని, అంతర్జాతీయ పాఠశాలల పోటీలకు తక్కువ కాకుండా ఇక్కడ పోటీలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులంతా జరిగే క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలని, గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, గొప్ప హోదాల్లో ఉన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు హస్టల్లలోనే చదివారని, క్రీడలలో గెలుపోటములు, చిన్న, చిన్న దెబ్బలు తాకడం సహజమని, విద్యార్థులు ఉత్సాహంతో పోటీలలో పాల్గొనాలని కోరారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం హాస్టల్స్ లో పిల్లలకు మంచి నాణ్యమైన ఆహారం అందాలని డైట్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. పేద విద్యార్థులు తల్లిదండ్రులకు భారం కాకుండా అన్ని అవసరాలు ప్రభుత్వమే తీర్చే దిశగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. విద్యార్థులు బాగా చదివి పెద్ద, పెద్ద ఉద్యోగాలు చేయాలని, గొప్ప లక్ష్యాలను సాధించి రాష్ట్రానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల జోనల్ అధికారిణి కొప్పుల స్వరూపారాణి, డి.సి.ఓ. రాజ్యలక్ష్మి, వైరా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. సమత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వివిధ గురుకులాల విద్యాలయాల ప్రిన్సిపాల్ లు, జోనల్ గేమ్స్ రూరల్ ఓవరాల్ ఇంచార్జ్ కె. శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, టీచర్స్, గురుకులాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## పింక్ రంగులో కరిష్మా తన్నా యొక్క అందమైన పోజులు



# మెల్లిగా ఎలాగోలా దీపిక వెంట పడుతోందా?

ఇక్కడ మెల్లిగా ఎలాగోలా బతికేయడానికి రాలేదు! ఈ ముంబైని ఉలిలి పోయించడానికి వచ్చానని అంటాడు బిజినెస్ మేన్ మహేష్. చూస్తుంటే రాశీఖన్నా తీరు తెన్నులు కూడా ఇంచుమించు అలానే ఉన్నాయి. ఈ భామ మెల్లిగా ఏదోలా బతికేసేందుకు సిద్ధంగా లేదు. ఫ్యామిలీమ్యాన్ లాంటి బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ తో ప్రపంచం దృష్టిని ఆకర్షించిన రాజ్ అండ్ డీకేలకు చేరువైన రాశీఖన్నా ఎంతో తెలివిగా ఫర్జీ సిరీస్ కి కమిటైంది. ఆ ఒక్క వెబ్ సిరీస్ తో రాశీ పేరు దేశవ్యాప్తంగా మార్మోగింది.



అంతకుముందెన్నడూ ఇంతగా కితాబులు అందుకోలేదు. అందుకే ఇదే అదనుగా తన హవా ఏంటో చూపించాలనుకుంటోంది. ఇతర స్టార్ హీరోయిన్ల వెంటపడి నెమ్మదిగా రేసులో ఒక్కో మెట్టు పైకి ఎక్కాలని ఆలోచిస్తోంది. అనుకున్నదే తడవుగా ఇతర స్టార్ హీరోయిన్లతో పోటీపడుతూ బ్రాండ్లలోను దూసుకుపోతోంది. మ్యాన్కైండ్ ఫార్మా హౌస్ నుండి యాంటీ ఇన్ ఫ్లమేటరీ యాంటీ బాక్టీరియల్ జెల్ ఫేస్ వాష్ అయిన AcneStar కి రాశీ బ్రాండ్ అంబాసిడర్ గా ఎంపికైంది. ప్రేక్షకులతో మెరుగ్గా ఎంగేజ్ చేయడానికి సదరు బ్రాండ్ కొత్త ముఖంగా బహుభాషా ప్రతిభావంతులైన రాశి ఖన్నాను ఎంపిక చేసుకుంది. రాశి ఖన్నా తన సినిమాలతో విభిన్న భాషలు- మాధ్యమాలు- కళా ప్రక్రియల ద్వారా స్పెక్ట్రమ్ అంతటా ప్రజాదరణ పొందినందున బ్రాండ్ కి మల్టీ ట్యాలెంటెడ్ గాళ్ తో ప్రచారాన్ని కోరుకుంది. TVCతో పాన్ ఇండియా లెవల్లో మరింత విస్తృత ప్రచారం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాశి ఖన్నా తన OTT షోలు రుద్ర: ది ఎడ్జ్ ఆఫ్ డార్క్నెస్ - ఫర్జితో దేశవ్యాప్తంగా క్రేజ్ ను సృష్టించింది. ప్రస్తుతం యోధ లాంటి భారీ చిత్రం కోసం ధర్మ హీరోయిన్ గాను మారింది. దేశ విదేశాల్లో అసాధారణ ఫాలోయింగ్ ఉన్న దీపిక పదుకొనే ఓవైపు బ్రాండ్స్ లో అగ్రనాయికగా దూసుకుపోతుంటే ఇప్పుడు యువనటి రాశీఖన్నా తనను అనసరించడం ఆసక్తికరం.

### టాప్ అంబాసిడర్ దీపిక..

ప్రముఖ అంతర్జాతీయ ఫ్యాషన్ హౌస్ లూయిస్ విట్టన్ కి సంతకం చేసిన మొదటి భారతీయురాలిగా దీపికా పదుకొనే పేరు ఇటీవల మార్మోగుతోంది. లూయిస్ వీట్టన్ తర్వాత వజ్రాభరణాల సంస్థ కార్టియర్ కి సంతకం చేసింది. కార్టియర్ ఆభరణాలకు అతిపెద్ద ప్రపంచ రాయబారిగా దీపిక మారింది.

గ్లోబల్ లగ్జరీ బ్రాండ్ లకు దీపిక సంతకం చేయడం ఇతర నటీనటులకు తలుపులు తెరిచి మార్గం చూపడమేనని భావించాలి. హాలీవుడ్ అరంగేట్రం సహా %వీజు% గాలాకు హాజరు కావడం వరకు.. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ మెంబర్ గా ఉండటం నుంచి దీపికా అంతర్జాతీయంగా FIFA ట్రోఫీని ఆవిష్కరించడం వరకూ ప్రతిదీ ఆసక్తికరం. దీపికా పదుకొనే చివరిసారిగా బాలీవుడ్ బ్లాక్ బస్టర్ పఠాన్లో కనిపించింది. ఇందులో షారుఖ్ ఖాన్ - జాన్ అబ్రహంతో కలిసి గూఢచారి పాత్రను పోషించింది. తదుపరి హృతిక్ రోషన్ తో కలిసి ఫైటర్ లో నటించనుంది. ఈ చిత్రం పైలట్ ల జీవితం నేపథ్యంలో ఆసక్తికర కథాంశంతో రూపొందనుంది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఏరియల్ యాక్షన్ ఎంటర్ టైనర్ ఇది. ఇందులో అనిల్ కపూర్- కరణ్ సింగ్ గ్రోవర్- అక్షయ్ ఒబెరాయ్ తదితరులు కీలక పాత్రల్లో నటించనున్నారు. మరోవైపు ప్రభాస్ సరసన పాన్ ఇండియా మూవీ ప్రాజెక్ట్ కే లోను దీపిక నటిస్తోంది.

# సౌత్ హీరోతో చేయాలంటే ఆమె డబుల్ డిమాండ్

బాలీవుడ్ ముద్దుగుమ్మలు ఒకప్పుడు సౌత్ సినిమాలపై ఆసక్తికనబర్చే వారు కాదు. కానీ ఇప్పుడు బాలీవుడ్ ముద్దుగుమ్మలు సౌత్ స్టార్స్ కి పెరిగిన క్రేజ్ మరియు సౌత్ సినిమాలకు పాన్ ఇండియా రేంజ్ లో పెరిగిన క్రేజ్ కారణంగా నటించేందుకు ఓకే చెబుతున్నారు. ఇప్పటికే బాలీవుడ్ కు చెందిన పలువురు స్టార్ హీరోయిన్స్ సౌత్ లో నటించారు.

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకునే ప్రస్తుతం ప్రభాస్ హీరోగా రూపొందుతున్న ప్రాజెక్ట్ కే సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. బాలీవుడ్ తో పాటు హాలీవుడ్ ప్రాజెక్ట్ లతో బిజీగా ఉన్న దీపికా పదుకునే సౌత్ సినిమాల్లో నటించేందుకు డబుల్ రెమ్యూనరేషన్ డిమాండ్ చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. తాజాగా తమిళ హీరో శింబు తో కమల్ హాసన్ ఒక సినిమాను నిర్మిస్తున్నాడు. పాన్ ఇండియా రేంజ్ లో దేసింగ్ పెరియసామి దర్శకత్వంలో ఈ సినిమా రూపొందబోతుంది. ఈ సినిమా కోసం హీరోయిన్ గా దీపికా పదుకునేను సంప్రదించడం జరిగిందట. శింబుకు జోడీగా ఆమె నటించేందుకు ఓకే చెప్పిందట.. కానీ పారితోషికం విషయంలో షాక్ ఇచ్చిందట. తమిళ మీడియా వర్గాలు మరియు బాలీవుడ్ సర్కిల్స్ నుండి అందుతున్న సమాచారం ప్రకారం శింబు కి జోడీగా నటించేందుకు గాను రూ.30 కోట్ల పారితోషికం డిమాండ్ చేసిందట. అంతే కాకుండా షూటింగ్ కి హాజరు అయిన సమయంలో తనతో పాటు తన స్టాఫ్ కి కూడా ఫైవ్ స్టార్ హెూటల్ లో బస ఏర్పాటు చేయాల్సిందిగా డిమాండ్ చేసిందట. దీపికా పదుకునే చేసిన డిమాండ్ తో షాక్ అయిన చిత్ర యూనిట్ సభ్యులు ఆమె డిమాండ్ చేస్తున్న మొత్తంలో మూడవ వంతు ఇచ్చినా కూడా మరో బాలీవుడ్ హీరోయిన్ వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారట. ప్రస్తుతానికి దీపికా పదుకునేను ఈ సినిమాలో నటింపజే యోచనను వదిలేసినట్లుగా వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్ హీరోలతో చేసే సినిమాలతో పోల్చితే సౌత్ సినిమాలకు దాదాపు రెట్టింపు పారితోషికం డిమాండ్ చేయడం ఎంత వరకు కరెక్ట్ అంటూ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



# కేన్స్ వేడుకలకు వెళుతూ ఫేషియల్ అయినా చేస్కోలేదు!



ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో రెడ్ కార్పెట్ పై రెండోసారి మెరిసే అవకాశం రావడంతో కథానాయిక అదితి రావ్ హైదరీ ఉత్కంఠను ఆపుకోలేని సన్నివేశం కనిపించింది. పాపులర్ అంతర్జాతీయ ఈవెంట్ లో తనదైన ముద్ర వేయడానికి అదితీ ఏ ఒక్క అవకాశాన్ని కోల్పోవడం లేదు. ఇటీవల జరిగిన ఓ ఇంటర్వ్యూలో రెండోసారి కేన్స్ ఈవెంట్ కి హాజరవుతున్నప్పుడు తనకు ఎలా అనిపించిందో చెప్పింది. కేన్స్ రెడ్ కార్పెట్ పై ఆమె రెండవసారి కనిపించడం గురించి అదితి రావ్ హైదరి మాట్లడింది. - గత సంవత్సరం ఇది నాకు కొత్తగా ... కొంత నిరుత్సాహంగా అనిపించింది. కానీ నేను చెప్పేది ఏమిటంటే.. ప్రతి అడుగు ఆత్మవిశ్వాసంతో వేయాలి. నేను ధరించాలనుకున్నవే ధరిస్తాను. నేను నేనుగా ఉండేలా చూసుకుంటాను. ఇలా అయితేనే నాకు కొంచెం సౌకర్యంగా ఉంటుంది - అని తెలిపింది. ఈ సంవత్సరం నేను వెళ్ళే ముందు చివరి రోజు వరకు షూటింగ్ చేసాను. ఐఫా వేడుకల కోసం ప్రిపేరవ్వడానికి లేదా వ్యక్తిగతంగా ఫేషియల్ చేసుకోవడానికి కూడా నాకు సమయం లేదు! అని తెలిపింది. ఈ సంవత్సరం ఆస్కార్ లను గెలుచుకున్న భారతీయుల గురించి అదితి ప్రత్యేకించి నొక్కి చెప్పారు. - మనం ఆస్కార్ ను గెలుచుకోవడం చాలా అద్భుతమైనది. ఇది చాలా పెద్ద విషయం. అయితే మనకు ఎల్లప్పుడూ ఇతర వ్యక్తుల నుండి గుర్తింపు అవసరం లేదని నమ్ముతున్నాను. మనం ఎవరో గర్వపడటం మన సంప్రదాయాలు- కళలు- సంస్కృతి -చరిత్ర కోసం రూట్ వేసుకోవడం కూడా చాలా ముఖ్యం. మనం మన సొంత విలువను గుర్తించాలి. మనలో మనం (ఉత్తరాది- దక్షిణాది) కలిసి గొప్ప సెలబ్రేషన్ జరుపుకోవాలి - అని అతిథి వ్యాఖ్యానించింది. కేన్స్ వంటి ప్రతిష్టాత్మకమైన ఫిల్మ్ ఫెస్టివల్ లో రెడ్ కార్పెట్ వాక్ చేయడం గురించి అడిగినప్పుడు -“నేను దీనికి కొత్త.. నా షెడ్యూల్స్ టైట్ గా ఉన్నాయి. నాకు చాలా బాధ్యతలు ఉన్నాయి.